ప్రజాశక్తి
సోమవారం 14 ఏప్రిల్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

గాలి వాన బీభత్సం

- విరిగి పడిన చెట్లు
- ఎగిరిపోయిన ఇళ్ల పైకప్పురేకులు
- కూలిపోయిన ఫ్లెక్సీలు
- విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్, బాపట్ల జిల్లా

అల్ప పీడన ప్రభావంతో గాలివాన ఆదివారం సాయంత్రం బీభత్సం సృష్టించింది. దీంతో ప్రజలు అల్లాడిపోయారు. ఈదురు గాలులు, ఉరుములతో కూడిన వర్షం కురిసింది.పలు ప్రాంతాలలో చెట్లు విరిగిపడిపోయాయి. పలు ఇళ్ల పైకప్పు రేకులు ఎగిరిపడ్డాయి. ఫ్లెక్సీలు నేలకొరిగాయి. గాలి దుమారం కారణంగా వాహనదారులు నానా ఇబ్బందులు పడ్డారు. ఈదురు గాలుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గాలులకు చెట్లు విరిగిపడి ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలపై పడ్డాయి.

పొదిలిలో కారుపై విరిగిపడిన చెట్టు

బాపట్లలోని భీమవారిపాలెంలో టెంకాయ చెట్టుపై పడిన పిడుగు

నిలిచిపోయిన విద్యుత్ సరఫరా

ఈదురు గాలులు, ఉరుములతో కూడిన వర్షం కురియటంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. పలు ప్రాంతాలలో చెట్లు విరిగివిద్యుత్ తీగలపై పడటంతో సుమారు 3 గంటల 2లో

ఆటస్థలంలో హాస్టలా?

- ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో కాలేజీ హాస్టల్ ఏర్పాటు సరికాదు
- యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహం నిర్మించేందుకు స్థలాన్ని సిద్ధం చేయడం సరికాదని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు క్రీడా మైదానంలో కాకుండా వేరే ప్రభుత్వ స్థలాల్లో వసతి గృహాన్ని నిర్మించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జడ్పి చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్ లక్ష్మానాయక్, జిల్లా విద్యాశాఖాధికారి కిరణ్‌కుమార్‌లకు లేఖలు పంపారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రతియేటా 1200 మందికి తగ్గకుండా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. అదే క్రీడా మైదానంలో క్రీడా వికాస కేంద్రం అందుబాటులో ఉందన్నారు. క్రీడా వికాస కేంద్రంలో చిన్నారుల నుంచి యువత వరకు సుమారు 100 మంది దాకా వివిధ ఆటలను ప్రాక్టీస్ చేస్తుంటారని తెలిపారు. క్రీడాపోటీలు కూడా జరుగుతుంటాయన్నారు. ఇదిలా ఉండగా ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం మరో 150 మంది దాకా వాకింగ్ చేస్తుంటారని చెప్పారు. ఇలా నిత్యం క్రీడా ప్రాంగణం రద్దీగా ఉండే ప్రాంతంలో ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహాన్ని నిర్మించడం సరికాదన్నారు. దీనికి తోడు కళాశాల వసతి గృహాన్ని నిర్మించడం మూలంగా అటు వసతి గృహంలోని విద్యార్థినులకు, ఇటు ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు కూడా ఇబ్బందికర పరిణామమేనన్నారు. దీని నిర్మాణంతో మైదానం మరింత తగ్గిపోయే అవకాశం ఉంది. దీనికి తోడు రద్దీగా ఉన్న ఆ ప్రాంతంలో ఎస్సీ బాలికల కళాశాల వసతి గృహ నిర్మాణం సరికాదన్నారు. వెంటనే క్రీడా మైదానంలో వసతి గృహ నిర్మాణాన్ని చేపట్టకుండా ఆదేశాలు జారీ చేయాలన్నారు. అక్కడ కాకుండా ప్రభుత్వ స్థలాలను పరిశీలించి మరొకచోట వసతి గృహాన్ని నిర్మించాలని చెప్పారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే చంద్రశేఖర్

అనుమతులిస్తే అందరికీ ఇవ్వాలి..

గ్రామాల్లో జరిగే తిరునాళ్ల సందర్భంగా ప్రభలు నిర్మించుకునేందుకు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతులిస్తే అన్ని పార్టీల వారికి ఇవ్వాలే తప్ప కేవలం టిడిపి వారికి అనుమతులిచ్చి వైసిపి వారికి అనుమతులివ్వకపోవడం భావ్యం కాదన్నారు. ఇటీవల నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాల్లో ఇదే పరిస్థితి కొనసాగిందన్నారు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో పార్టీలకు అతీతంగా అందరికీ అనుమతులిచ్చారని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వంలో మాత్రం ప్రత్యేకించి వైసిపిని టార్గెట్ చేస్తూ అనుమతులివ్వడం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, వైసిపి మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి, సర్పంచ్‌లు రామావత్ అరుణాబాయి, కర్నాటి వెంకటేశ్వరరెడ్డి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, వైస్ ఎంపిపి ఆదిశేషు, నాయకులు ఆళ్ల ఆంజనేయరెడ్డి, ఉడుముల శ్రీనివాసరెడ్డి, కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, కందూరి కాశి, జబివుల్లా, సింగా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

షాక్ కొడుతున్న కరెంట్ బిల్లులు

ప్రజలను హడలెత్తిస్తున్న అదనపు చార్జీల మోత

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కరెంట్ బిల్లులు పేద, మధ్య తరగతి ప్రజలకు షాక్ కొడుతున్నాయి. ఫిక్స్‌డ్ చార్జీలు, కస్టమర్ చార్జీలు, ఎలక్ట్రిసిటీ డ్యూటీ ఇలాంటి పేర్లతో బాదుడు ఏ నెల్లో ఎంతుంటుందో, ఏ నెలకానెల విద్యుత్ బిల్లు ఎంత వస్తుందోనని వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. యర్రగొండపాలెం మండల పరిధిలో 17 వేల గృహాలకు విద్యుత్ కనెక్షన్లు, 713 క్యాటగిరి-2 కనెక్షన్లు, 7592 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. అయితే విద్యుత్ మీటర్లు ఉన్న వారు 60 శాతం మంది పేదలు, నిరుపేదలే. ఒక వైపు సంక్షేమ పథకాలు ఇస్తూనే మరో వైపు పేదల నుంచి అందినకాడికి గుంజే ప్రయత్నం చేస్తోంది ప్రభుత్వం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉచితాల మాట అటుంచి విద్యుత్ చార్జీల మోత మోయలేక విద్యుత్ వినియోదారులు అల్లాడిపోతున్నారు. దానికి తోడు 22-23, 24-25వ సంవత్సరానికి సంబంధించిన ఇంధన సర్దుబాటు చార్జీలు, ట్రూ అప్ ఛార్జీలు అంటూ పలు రకాల పేర్లతో విద్యుత్ శాఖ హడలెత్తిస్తోంది. ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జస్ట్‌మెంట్ (ఎఫ్‌పిపిసిఎ) పేరుతో గత సంవత్సరం నవంబర్ నెలలో విద్యుత్ బిల్లులు రెండు సంవత్సరాలవి ఉండగా ఈ ఏడాది జనవరి నుంచి ఈ చార్జీలు 3 సంవత్సరాలవి వసూలు చేస్తున్నారు.

స్మార్ట్ మీటర్లు బిగించి..

స్మార్ట్ మీటర్లు బిగించి ఉచిత విద్యుత్ పథకానికి ఉరి వేయాలని చూస్తున్నారన్నారనే ఆరోపణలున్నాయి. పట్టణ, మండల స్థాయిలో ఉన్న విద్యుత్ కనెక్షన్లలో దాదాపు 60 శాతం కనెక్షన్లు నిరుపేదలవే ఉన్నాయి. వీరందరూ దాదాపు రోజువారి కూలీ చేసుకునేవారే. కరెంటు బిల్లు కట్టలేకపోతుంటే భవిష్యత్తులో మీటర్ కిస్తీలపై అదనపు పన్నులు కట్టాల్సివస్తే 'కరెంటుకో దండం.. ఇక లాంతర్లే ఉత్తమం' అనే పరిస్థితి రానుంది. ఇప్పటికే స్థిరాదాయం లేక, కుటుంబ పోషణకు సతమతమౌతున్న పేదల పట్ల విద్యుత్ శాఖాధికారులు వ్యవహరిస్తున్న తీరు మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా మారిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. స్మార్ట్ మీటర్లతో బిల్లుల భయం ఎక్కువగా విద్యుత్‌ను ఉపయోగించే దుకాణాలకు స్మార్ట్ మీటర్లు బిగించడం వల్ల అధికారం బిల్లులు వస్తున్నాయని యజమానులు వాపోతున్నారు. పాత మీటర్లు ఉన్నప్పుడు ఇంతింత బిల్లులు రాలేదంటున్నారు. స్మార్ట్ మీటర్లు వేగంగా తిరగటం వలన బిల్లులు ఎక్కువగా వస్తున్నాయని, దానికి తోడు అదనపు చార్జీలు మోత మోగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ బిల్లులో అసలు రూ.221, అదనపు చార్జీలు రూ.558 కలిపి బిల్లు మొత్తం రూ.779గా వచ్చింది. దీనిలో కూడా ఎఫ్‌పిపిసిఎ జనవరి నుంచి 3 సార్లుకు పెరిగిందని వినియోగదారులు వాపోతున్నారు.

అదనపు చార్జీలు ఎత్తి వేయాలి..

భవిష్యత్తులోనైనా స్మార్ట్ మీటర్ల చార్జీలు, ప్రస్తుతం వసూలు చేస్తున్న అదనపు చార్జీలు మొత్తం ఎత్తి వేయాలని, కరెంటు చార్జీలు ఏరియాని బట్టి విధించాలని, ప్రతి నెల 1వ తేదీన బిల్లులు తీసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వేసవి దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఎండలు అధికమవుతున్న తరుణంలో వడదెబ్బ నుంచి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యర్రగొండపాలెం ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యదిద్యా అన్నారు. ఆయన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వేసవి కాలంలో వేడివల్ల చాలా మందిలో మైకం, భయం, వికారం వంటి లక్షణాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు వెళ్లకుండా పగటిపూట 11 గంటల నుంచి 5 గంటల వరకు ఇల్లు లేదా కార్యాలయంలో ఉంటే మంచిదని అన్నారు. ఇంటి నుంచి బయలుదేరే ముందు ఒక గ్లాసు నిమ్మరసం, చల్లని పాలు, మజ్జిగ, లస్సీ, లేదా ఒక గ్లాస్ నీటిలో చిటికెడు ఉప్పు, రెండు టీ స్పూన్ల చక్కెర వేసి తీసుకోవాలన్నారు. తల, చెవులను కప్పుకున్న తర్వాత మాత్రమే ఇంటి నుంచి బయటకు వెళ్లాలన్నారు. గొడుగు, వాటర్ బాటిల్, నిమ్మరసం, వీటిని ఉపయోగించు కోవడం ద్వారా శరీరం డిహైడ్రేట్ కాకుండా రక్షించుకోవచ్చని అన్నారు.

డాక్టర్ దేవర యదిద్యా

వడదెబ్బ లక్షణాలు..

కొంచెం మైకంతో పాటు తల తిరుగుతున్న అనుభూతి ఉంటుందని, ఏకాగ్రత ఉండదని, బలహీనత, కండరాల నొప్పి, విపరీతమైన దాహం, కడుపులో తిప్పుతున్న అనుభూతి, వాంతులు, విరేచనాలు, అతిసారం ఉంటుందన్నారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు..

ఎండలో బయటకు వెళ్లేవారు టోపీలు, స్కార్ఫ్‌లు వాడితే మంచిది. ప్రధానంగా మధ్యాహ్నం 11 గంటల నుంచి 5 గంటల వరకు బయటకు వెళ్లకపోవడమే ఉత్తమం. ప్రతి అరగంటకు ఒకసారి 300 మిల్లీలీటర్ల చొప్పున రోజుకు ఐదారు లీటర్లకు తగ్గకుండా నీరు తాగాలి. ఓఆర్ఎస్, కొబ్బరి నీళ్లు, గ్లూకోజ్ నీరు తీసుకోవడం మంచిది. ఫ్రూట్స్, పండ్ల రసాలు తీసుకోవాలి. శరీరం లవణాలను కోల్పోకుండా ద్రవ పదార్థాలు తీసుకోవాలని, ఉప్పు వేసిన ద్రవాలు ఇవ్వాలి. చెమటను గ్రహించే వదులైన కాటన్ దుస్తులను ధరించాలి. వేసవి కాలంలో శీతల పానీయాలు బదులుగా మజ్జిగ, కొబ్బరి నీళ్లు తీసుకోవడం ద్వారా శరీరంలో లవణాలను కోల్పోకుండా జాగ్రత్త పడవచ్చు.

గాలివాన బీభత్సం

(మొదటిపేజీ తరువాయి)

పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. నగర ప్రజలు అంధకారంలో ఉండిపోయారు. విద్యుత్ అధికారులు తెగిపడిన చెట్లను తొలగించిన విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

బాపట్ల జిల్లా : బాపట్ల జిల్లాలోని పలు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. దీంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. చీరాల, బాపట్ల, బల్లికురవ, అద్దంకి, మార్టూరు,చినగంజాం, వేమూరు, చుండూరు మండలాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. బాపట్లలోని భీమావారిపాలెంలో ఓ కొబ్బరి చెట్టుపై పిడుగు పడింది. బలమైన గాలుల కారణంగా పలు చోట్ల చెట్లు విరిగి పడ్డాయి. దీంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. అకాల వర్షం రైతులను ఇబ్బందులకు గురి చేసింది. కోసిన మొక్క జొన్న పంట పొలాల్లోనే ఉంది. వేరుశనగ కోతలు జరుగుతున్నాయి. కొన్ని చోట్ల వరి పైరు, మినుము కోసి పొలం లోనే పనలు పొలంలోనే ఉన్నారు. బర్లీ పొగాకు కొన్ని చోట్ల పొలం లోనే అరబెట్టి ఉంది.

వ్యవసాయం పనులు సాగుతున్న వేళ అకాల వర్షం రైతన్నను ఇక్కట్ల పాలు చేసింది. అనుకోకుండా వచ్చిన వర్షంతో పంటలను కాపాడుకొనేందుకు రైతులు పొలాలకు పరుగులు పెట్టారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) అద్దంకి వారి కోర్టులో

O.S.No.429/2021

మురహరిశెట్టి కాశీ విశ్వనాథ్ .....వాది

Vs

1.కారుమూడి చిన్న మస్తాన్ రెడ్డి (died) మరియు ఇతరులు ...... ప్రతివాదులు

To

D5) కారుమూడి మహాలక్ష్మి D/o లేటు సుబ్బారెడ్డి, కల్లంవారిపాలెం (గ్రామం) బూదవాడ పోస్టు, జె.పంగులూరు (మండలం), బాపట్ల జిల్లా.

ప్రకటన.

పై నంబరు దావాలో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికి మీరు దురుద్దేశ్యపూర్వక ముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందు వలన మీకు పై నంబరు దావా లో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టు వారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ దావానుతేది.02-05-2025నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదీన ఉదయంగం.10-30 ని.లకు పై కోర్టువారి ఏదుట స్వయముగా గానీ,వకీలు ద్వారా గానీ హాజరై పై దావాలో మీ ఆక్షేపణ లను తెలియ జేయవలెను. లేని ఏడల పైదావాను మీ పరోక్షమందు తీర్మానించదరని తెలియజేయడ మయినది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి,
మారం శ్రీనివాసరావు,
తాడికొండ ప్రసాద్ బాబు.
వాది తరుపు న్యాయవాదులు, అద్దంకి

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) అద్దంకి వారి కోర్టులో

O.S.No.150/2024

దేరంగుల రాములు .....వాది

1.దేశెట్టి రాణి మరియు ఇతరులు...... ప్రతివాదులు

To:

D2) దేశెట్టి నాగ వెంకటకృష్ణ S/o సత్యనారాయణ R/o D.No-5-146, శ్రీవేంకటేశ్వరస్వామి టెంపుల్ వెనుక,మేదరమెట్ల గ్రామం-523 212, కొరిశపాడు మండలము, బాపట్ల జిల్లా

ప్రకటన.

పై నంబరు దావాలో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికి మీరు దురుద్దేశ్య పూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నం దువలన మీకు పై నంబరు దావా లో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీ చేసి మీ హాజరు నిమిత్తం ఈ దావాను తేది.16-04-2025 నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదీన ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టువారి ఏదుట స్వయము గా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై పై దావాలో మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేని ఏడల పై దావాను మీపరోక్షమందు తీర్మానించదరని తెలియ జేయుడమయినది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి,
మారం శ్రీనివాసరావు,
తాడికొండ ప్రసాద్ బాబు.
వాది తరుపు న్యాయవాదులు, అద్దంకి

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) అద్దంకి వారి కోర్టులో

O.S.No.428/2021

మురహరిశెట్టి సీతయ్య ....వాది

Vs

1.కారుమూడి చిన్న మస్తాన్‌రెడ్డి (died) మరియు ఇతరులు ...... ప్రతివాదులు

To

D5) కారుమూడి మహాలక్ష్మి D/o లేటు సుబ్బారెడ్డి, కల్లంవారిపాలెం (గ్రామం) బూదవాడ పోస్టు, జె. పంగులూరు (మండలం) బాపట్ల జిల్లా.

ప్రకటన.

పై నంబరు దావాలో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికి మీరు దురుద్దేశ్యపూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు పై నంబరు దావాలో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టు వారు జారీ చేసి మీహాజరు నిమిత్తం ఈ దావానుతేది.02-05-2025నకు వాయిదా వేశారు. కావున మీరు ఆ తేదీన ఉదయం గం.10-30 ని.లకు పై కోర్టువారి ఏదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై పై దావాలో మీ ఆక్షేపణ లను తెలియజేయవలెను. లేని ఏడల పై దావాను మీ పరోక్షమందు తీర్మానించదరని తెలియజేయడ మయినది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో //

వజ్రాల అంజిరెడ్డి,
మారం శ్రీనివాసరావు,
తాడికొండ ప్రసాద్ బాబు.
వాది తరుపు న్యాయవాదులు, అద్దంకి

నేడు ప్రాసంగలపాడులో వైద్య శిబిరం

ప్రజాశక్తి - మేదరమెట్ల

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని ప్రాసంగలపాడు గ్రామంలో మాజీ శాసన సభ్యులు కావ్రేడ్ తవనం చెంచయ్య సేవాసమితి ఆధ్వర్యంలో ఉపన హాస్పటల్ వైద్యుల సహకారంతో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరంలో డాక్టర్ చావల ప్రకాష్, డాక్టర్ మహేష్ బాబు రోగులను పరీక్షిస్తారని తెలిపారు. కావున చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరాన్ని ప్రజా వైద్యులు డాక్టర్ ఎలగాల హనుమంతరావు, కెవి రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం ఆంజనేయులు ప్రారంభిస్తారని తెలిపారు.

దర్శిలో మట్టల పండగ సందర్భంగా ర్యాలీ

ఘనంగా మట్టల ర్యాలీ

ప్రజాశక్తి-దర్శి

స్థానిక సీయోను ప్రార్థన మందిరం సంఘస్తులు సండే స్కూల్ పిల్లలు, యువ్వనస్తులు కలిసి పట్టణ వీధుల్లో దావీదు రాజుకి జయము జయము అంటూ కీర్తనలు పాడుతూ మట్టలు పట్టుకొని ర్యాలీ చేశారు. కార్యక్రమంలో సండే స్కూల్ టీచర్లు జి శ్రావణి, జి గోపిక, సంఘ కాపరి జాన్ పాల్గొన్నారు.

తాళ్లూరు: మండలంలోని వెలుగువారిపాలెం ఎస్సీ కాలనీలో మట్టల పండుగ సందర్భంగా బాల, బాలికలు ఈత మట్టలు సర్వాంగ సుందరంగా అలంకరించి వీధుల్లో ఉత్సవం నిర్వహించారు. కాలనీలోని చర్చి పాస్టర్ల ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు పాటలు పాడుతూ ర్యాలీ చేశారు.

నెంబర్లు చూసుకుంటున్న విద్యార్థినిలు

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకులాల్లో పరీక్షల సందడి

ప్రజాశక్తి-శింగరాయకొండ

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో ప్రవేశ పరీక్షల సందడి మొదలైంది. స్థానిక పాఠశాలలో విద్యార్థినిలకు ఆదివారం పరీక్షలు జరిగాయి. ఉదయం 5వ తరగతి ప్రవేశ పరీక్షకు 279 మంది విద్యార్థినిలు హాజరయ్యారు. మధ్యాహ్నం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం గురుకుల పాఠశాల్లో చేరేందుకు 400 మంది విద్యార్థినిలు పరీక్షకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రం వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. పరీక్ష రాపిచ్చేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు భారీగా వచ్చారు. ఎండ తాకిడికి చెట్లకింద సేద తీరారు. గురుకుల పాఠశాల సిబ్బంది విద్యార్థుల సమక్షంలో వీడియో కెమెరాల పర్యవేక్షణలో ప్రశ్నాపత్రాల బాక్స్‌లో నుంచి ఓపెన్ చేసి ఇన్విజిలేటర్లకు అందజేశారు. గురుకుల పాఠశాలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పరీక్షలు కావడంతో 5వ తరగతిలో చేర్చేందుకు అందుకు విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు 10వ తరగతి పూర్తయి ఇంటర్మీడియట్‌లో చేరేందుకు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో కనిపించారు.

ఎమ్మెల్యే కొండయ్య సమక్షంలో టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - వేటపాలెం

ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో నవ్యాంధ్రప్రదేశ్ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని శాసన సభ్యులు ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ వైసిపి నాయకులు, కార్యకర్తలు ఎంఎల్ఎ కొండయ్య సమక్షంలో తెలుగుదేశంలో ఆదివారం చేరారు. వారికి టిడిపి పసుపు కండువాలు మెడలో వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ తెలుగుదేశంకు చీరాల నియోజకవర్గం బలమైన కంచుకోటగా నిలిచిందని అన్నారు. కార్యకర్తలు, నేతలు సమన్వయ కృషితో పార్టీ విజయపథంలో ముందుకు సాగుతుందని అన్నారు. అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. ముందుగా దేశాయిపేట గ్రామస్తులు ఎంఎల్ఎ కొండయ్యతోపాటు ఆయన తనయుడు మహేంద్ర నాథ్‌కు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే రాక సందర్భంగా పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 2వేల మందికి అన్నదానం నిర్వహించారు. పందిళ్లపల్లి భద్రావతి సమాజం ఆధ్వర్యంలో చిన్నారులు ప్రదర్శించిన కోలాటం అహుతులను అలరించింది. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు నాసిక వీరభద్రయ్య, సిద్ది బుచ్చేశ్వరరావు, వి రాజా వెంగళ భరత్ బాబు, సజ్జ హేమలత, మల్లిక, పృధ్వి శ్రీహరి, పల్లపోలు శ్రీనివాసరావు, దోగుపర్తి బాలకృష్ణ, కొత్త నాగరాజు, శివారెడ్డి, లేళ్ల శ్రీధర్, దంతం హనుమంతరావు, బట్టా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య

జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-దర్శి

సిపిఐ ప్రకాశం జిల్లా 17వ మహాసభలు పట్టణంలో జరుగుతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య తెలిపారు. స్థానిక గణేష్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఆహ్వాన సంఘం ఏర్పాటు సమావేశం నియోజకవర్గ కార్యదర్శి ఎం రమేష్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ సిపిఐ ఆవిర్భవించి వందేళ్ల వేడుకలకు దర్శి మహా సభలకు వేదిక కావటం శుభపరిణామం అన్నారు. మొట్టమొదటి ఎమ్మెల్యే సానికొమ్ము కాశిరెడ్డి సిపిఐ నుండి గెలిచారని తెలిపారు. కమ్యూనిస్టులు నిత్యం ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడతారని కొనియాడారు. వందేళ్ల చరిత్రలో మొట్ట మొదటిసారి దర్శిలో మహా సభలు జరుగుతున్నాయని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ దర్శిలో 400 మంది కార్యకర్తలు 3 రోజుల పాటు సభల్లో పాల్గొంటారని తెలిపారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ హాజరవుతారని తెలిపారు. సమావేశంలో వైస్ ఎంపిపి సోము దుర్గారెడ్డి, పొట్టి శ్రీరాములు కాలేజీ డైరెక్టర్ పి పెద్దిరాజు, డాక్టర్ విక్రమ్‌సింహారెడ్డి, రోటరీ ప్రెసిడెంట్ పానుగంటి కోటేశ్వరరావు, అడ్వకేట్ ఆదినారాయణ, ఎక్సలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ శ్యామ్ జాయ్ మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆర్ వెంకటరావు, కె వీరారెడ్డి, నల్లూరి మురళి, యాసిన్, మౌలాలి, ఎఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి ప్రభాకర్, ఎఐటియుసి నాయకులు కె హనుమంతరావు, జూపల్లి కోటేశ్వరరావు, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, పి పవన్, ఎస్ రామాంజియాదవ్, స్టాలిన్, సుంకర అంజిరెడ్డి, గురుమూర్తి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

రాజకీయ పార్టీలు బందోబస్తుకు సహకరించాలి

ప్రజాశక్తి-తాళ్లూరు

గుంటి గంగమ్మ తిరునాల సందర్భంగా రాజకీయ పార్టీలు సహకరించాలని డిఎస్పీ బి లక్ష్మీనారాయణ కోరారు. ఆలయం వద్ద వివిధ రాజకీయ పార్టీలతో శాంతి కమిటీలుగా ఏర్పాటు చేసి మాట్లాడుతూ విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసిన నిర్వాహకులు శాంతి యుతంగా తిరునాళ్లలో ఎవరికి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని అన్నారు. విద్యుత్తు ప్రభలపై పాటకచేర్లలో అసభ్య కరంగా ఉండకుండా చూసుకోవాలని అన్నారు. రాజకీయ ప్రసంగాలు పరిమితంగా ఉండాలని కోరారు. మైకులు జెండాలు కట్టే టప్పుడు పోటాపోటీగా కాకుండా ఎవరికి కేటాయించిన స్థలంలో వారే ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సీఐ రామారావు, తాళ్లూరు, దర్శి, ముండ్లమూరు ఎస్ఐలు మల్లికార్జున, మురళి, కమలాకర్, గుడి కమిటీ అధ్యక్షుడు కె గురుబ్రహ్మం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎస్పి బిలక్ష్మీనారాయణ

నేడు వైభవంగా గుంటిగంగ తిరునాల

నేడు జరిగే గుంటి గంగమ్మ తిరునాల సందర్భంగా అమ్మవారి గుడిని దేవాదాయ అధికారులు అందంగా విద్యుత్ కాంతులతో అలంకరించారు. ఈ సందర్భంగా గుడి అధ్యక్షుడు కె వీరబ్రహ్మం, గుడి సహాయకులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో భక్తుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. సోమవారం ఉదయం నుండి రాత్రి వరకు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అమ్మవారిని దర్శించు కుంటారని తెలిపారు. రాత్రికి ఏడు విద్యుత్ ప్రభలు నిర్మించినట్లు తెలిపారు. మండలంలోని నాగంబొట్ల పాలెంలో తెలుగుదేశం ఆధ్వర్యంలో రెండు విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేశారు. వైసిపి ఆధ్వర్యంలో ఒక విద్యుత్ ప్రభను, పాలెంలో తెలుగుదేశం ఒక విద్యుత్ ప్రభ, వైసిపి ఆధ్వర్యంలో ఒక విద్యుత్ ప్రభ ఏర్పాటు చేశారు. జనసేన ఆధ్వర్యంలో ఒక విద్యుత్ ప్రభ, విఠలాపురం కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఒక విద్యుత్ ప్రభను ఏర్పాటు చేశారు. వైసిపి ప్రభపై సినీనటి హెబ్బాపటేల్ వస్తున్నట్లు తెలిపారు. ప్రభలపై రాజకీయ నాయకులు ప్రసంగాలు ఉంటాయని ఆయా ప్రభల నిర్వాహకులు తెలిపారు. ఎలాంటి ఘటనలు జరగ కుండా కట్టుదిట్టమైన బద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. డిఎస్పి బి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సిఐ వై రామారావు పర్యవేక్షణలో ఎస్ఐలు మల్లికార్జున, మురళి, కమలాకర్, శివతోపాటు దర్శి సబ్ డివిజన్‌లోని సిఐలు, ఎస్ఐలు సిబ్బంది బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఆర్టీసీ అధికారులు దర్శి, ఒంగోలు నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు.

విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-దర్శి

ఇంటర్ ఫలితాల్లో స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం 93 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 80 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపిసిలో మిండాల సరస్వతి 966, సంధ్య శ్రీలక్ష్మి 962, బైపిసిలో బెల్లా కల్యన 976, కె భక్తసింగ్ 974 సాధించారు. సిఇసిలో రాయల రాజేష్ 913, ఎంఇసిలో పోతకమూరి. సతీష్ చంద్ర 932 సాధించారు. 900 మార్కులకుపైగా 17 మంది విద్యార్థులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో 99 మంది విదార్థులు పరీక్షకు హాజరు కాగా 79 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపిసిలో ఎం లక్ష్మీ తిరుపతమ్మ 458, ఎస్ దివ్య 454, బైపిసిలో బి సాత్విక 428, కె స్రవంతి 427, సిఇసిలో ఎస్‌కె రిజ్వాన 371, ఎంఇసిలో ఎవిఎన్ సుశ్మిత 375 మార్కులు సాధించారు. 400లకుపైగా 17మంది విద్యార్థులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ హసినా భాను తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం అడ్మీషన్లు జరుగుతున్నాయని తెలిపారు. వెబ్ సైట్లో ధరకాస్తు చేసుకోవాలని సూచించారు.

విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మున్నం ప్రశాంత్‌రెడ్డి (18)

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ఫెయిల్ అయిన మనస్థాపంతో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పొన్నపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మున్నం గోవర్ధనరెడ్డి, పార్వతి రెండో కుమారుడు మున్నం ప్రశాంత్‌రెడ్డి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు రాయగా శనివారం విడుదలైన ఫలితాల్లో ఒక సబ్జెక్టు ఫెయిల్ అయ్యాడు. దీంతో మనస్థాపం చెందిన ప్రశాంత్‌రెడ్డి ఆదివారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరి వసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని సోదరుడు ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో ఉత్తీర్ణులు కాగా ప్రశాంత్‌రెడ్డి ఒక సబ్జెక్టు ఫెయిల్ అవ్వగా మనస్తాపానికి గురైనట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపారు.

తగలబడుతున్న వరికుప్ప

పిడుగు పాటుకు వరికుప్ప దగ్ధం

ప్రజాశక్తి - బాపట్ల

ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి పిడుగు పడి మండలంలోని మూలపాలెం గ్రామానికి చెందిన రేగులగడ్డ వినయ్ కుమార్ చెందిన రెండు ఎకరాల వరికుప్ప పూర్తిగా దగ్ధమైంది. సుమారు రూ.2లక్షలు ఆస్తి నష్టం జరిగినట్లు రైతులు తెలిపారు. ప్రభుత్వ అధికారులు స్పందించి ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు.

వడగళ్ల వర్షంతో రైతుల ఇక్కట్లు

ప్రజాశక్తి - ముండ్లమూరు

మండలంలో ఆదివారం ఈదురు గాలులు ఉరుములు, మెరుపులతో వడగళ్ల వర్షం కురిసింది. మారెళ్ళ, జమ్మలమడక, మక్కినేనివారి పాలెం, వేముల, ఈదర, పూరిమెట్ల, కెల్లంపల్లి, పెద్ద ఉల్లగల్లు, పులిపాడు తదితర గ్రామాల్లో వడగళ్ల వర్షంకు పంటలు దెబ్బతిన్నాయి. ఈదురు గాలులకు దర్శి, అద్దంకి రోడ్డులోని చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. ఈదురు గాలులకు కెల్లంపల్లి, బసవాపురం గ్రామాల్లో వరి పంట నేలకు ఒరిగింది. పంట చేతికి వచ్చే దశలో వర్షం తీవ్రంగా నష్టపర్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షానికి కళ్లాల్లో ఆరబెట్టుకున్న మిరపకాయలపై రైతులు పట్టలు కప్పుకుని కాపాడుకునే ప్రయత్నంలో రైతులు పరుగులు తీశారు.

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కామినేని, ఎమ్మెల్యే

మాజీ ఎంపీ 'యడ్లపాటి' విగ్రహం ఆవిష్కరణ

ప్రజాశక్తి - వేమూరు

చుండూరు మండలం తొట్టెంపూడి పంచాయితిలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాజీ రాజ్యసభ సభ్యులు యడ్లపాటి వెంకట్రావు విగ్రహాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కామినేని మాట్లాడుతూ తెనాలి ప్రాంతానికి చెందిన ఎడ్లపాటి టిడిపి ఆవిర్భావం నుండి శాసన సభ్యులుగా, రాజ్యసభ్య సభ్యునిగా పనిచేసే ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు. ఆయన విగ్రహాన్ని తొట్టెంపూడి గ్రామంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో చుండూరు, తొట్టింపూడు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశమైన పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - ఇంకొల్లు

మండలంలోని పూసపాడు ఎస్‌కెఎవిఎస్ హైస్కూలులో 2006-07 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన అప్పటి విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయంగా కలిశారు. 18 ఏళ్ల తర్వాత పాత స్నేహితులు మళ్లీ ఒకే వేదికపై కలవడంతో కోలాహలంగా సందడి వాతావరణం ఏర్పడింది. ఒకరినొకరు ఆప్యాయతగా పలకరించుకొని ప్రస్తుత క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ జిఎల్‌కె ప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు కె శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న రోటరీ ప్రతినిధులు

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వూటుకూరి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సురేష్ సహకారంతో శింగరకొండ వద్ద గల అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కాలేజీలో 5వ తరగతి, జూనియర్ ఇంటర్ ప్రవేశానికి ఆదివారం జరిగిన ప్రవేశ పరీక్షకు హాజరైన బాల, బాలికలందరికీ మజ్జిగ ప్యాకెట్స్, బిస్కట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీసుధాకరరావు, ఎజి షేక్ మహమ్మద్ రఫీ, పువ్వాడ రామ కోటేశ్వరావు, అన్నంగి సుబ్బారావు, అంజాద్ భాషా, తమ్మన శ్రీనివాసరావు, కాలేజీ ప్రిన్సిపాల్ దుర్గా గాయత్రి పాల్గొన్నారు. మజ్జిగ ప్యాకెట్స్, బిస్కట్స్ పంపిణీ చేసిన రోటరీ ప్రతినిధులను ప్రిన్సిపాల్ దుర్గా గాయత్రి అభినందించారు.

నల్లబర్లీ పొగాకు కొనుగోలు చేయాలి

రైతు సంఘం నాయకులు

మాట్లాడుతున్న రైతుల సంఘం నాయకులు

ప్రజాశక్తి - పర్చూరు

నల్లబర్లీ పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కౌలు రైతు సంఘం నాయకులు సిహెచ్ గంగయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు డిమాండ్ చేశారు. స్థానిక బొమ్మలు సెంటర్లో ఈనెల 15న రైతులతో నిరసన చేపడుతున్నట్లు చెప్పారు. విలేకరులతో ఆదివారం మాట్లాడారు. జిల్లాలో లక్ష ఎకరాల్లో బర్లీ పొగాకు సాగు చేశారని చెప్పారు. ఎక్కువగా పర్చూరు, అద్దంకి ప్రాంతాల్లో నల్ల, తెల్లబర్లీ పొగాకు పండించినట్లు తెలిపారు. నల్ల బర్లీ పొగాకు 60 శాతం పండించారని వివరించారు. ఇందులో నూటికి 90 శాతం కౌలు రైతులు ఉన్నారని పేర్కొన్నారు. ఈ రైతులంతా అప్పులు చేసి పొగాకు పంటకు పెట్టుబడులు పెట్టారని వివరించారు. తీరా ఆకు కొట్టేందుకు కూడా వారి వద్ద డబ్బులు లేని పరిస్థితులు ఏర్పడ్డాయని వివరించారు. కొన్ని కంపెనీలు 'మీరు సాగు చేయండి. మేము పొగాకు కొంటామని' భరోసా ఇచ్చి ముఖం చాటేశాయని విమర్శించారు. ఇటీవల కలెక్టర్ పొగాకు కంపెనీలతో సమావేశం నిర్వహించి రైతుల నుండి పొగాకు కొనుగోలు చేయాలని చెప్పినప్పటికీ కొనుగోలుకు ఒక్క కంపెనీ కూడా ముందుకు రాలేదని అన్నారు. తక్షణమే ప్రభుత్వం పొగాకు రైతుల సమస్యలు పట్టించుకోవాలని, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పొగాకు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 15న స్థానిక బొమ్మలు సెంటర్లో నిర్వహించే నిరసనలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు చీకటి శ్రీనివాసరావు, సహకార్యదర్శి వణుకూరి శ్రీనివాసరెడ్డి, వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు పి కొండయ్య పాల్గొన్నారు.

పలువురికి 'మంత్రి గొట్టిపాటి' పరామర్శ



పరామర్శిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని కలవకూరు గ్రామంలో ఇటీవల మంజుల వెంకయ్య కుమారుడు నాగేంద్రబాబు వివాహం జరగగా ఆయన ఇంటికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం చేరుకొని నూతన వరుడుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామంలో లచ్చిబోయిన నాగేశ్వరరావు ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా పరామర్శించారు. ప్రమాదానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పంగులూరు : విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండలంలోని ముప్పవరం గ్రామంలో పలువురిని ఆదివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన కుక్కపల్లి భాస్కరరావు తల్లి కాంతమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా ఆది వారం వారి ఇంటికి వెళ్లి అంతమ్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన కొమ్ము కాంతారావు భార్య సలోమి మరణించగా వారి నివాసానికి వెళ్లి సలోమి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన దాసరి పుష్పాలు, కొమ్ము పాపమ్మ చికిత్స చేయించుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఆయన వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రావూరి రమేష్ బాబు, కుక్కపల్లి ఏడుకొండలు, రామచంద్ర ప్రసాద్, గరిమిడి జగన్మోహన్‌రావు, వలపర్ల సుబ్బారావు, జాగర్లమూడి సుబ్బారావు, దాసరి నాగేశ్వరరావు, బొమ్మ కాంతారావు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

వైద్యులను సన్మానిస్తున్న సంఘం ప్రతినిధులు

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని జండ్రపేట హైస్కూల్ ప్రాంగణంలోని దేవాంగ సంక్షేమ సంఘం, దేవల మనుబ్రహ్మ దేవాంగ సంక్షేమ సంఘం సంయుక్తంగా ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య శిభిరంలో ఉదయం 9నుండి మధ్యాహ్నం 2 వరకు వైద్య పరీక్షలు చేశారు. వైద్యం కోసం వచ్చిన 410 మందికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. పట్టణంలోని శ్రీ పివి ప్రజ్ఞ హాస్పిటల్స్, శ్రీ గోరంట్ల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, లతా హాస్పిటల్, హైమా హాస్పిటల్స్, హవిష్ ఆర్థో క్లినిక్, అనిత హాస్పిటల్, పాలేటి రామారావు హాస్పిటల్, వీరమ్మ నర్సింహం హాస్పిటల్, వేటపాలెం రాంప్రసాద్ స్కాన్ సెంటర్, నర్సరావుపేట అక్షర నర్సింగ్ హోంకు చెంది. వైద్యులు పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా వైద్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ సత్రం మల్లేశ్వరరావు, నీలకంఠపురం అనాథ వృద్ధాశ్రమం కన్వీనర్ గుత్తి విశ్వేశ్వరరావు, దేవాంగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కుర్మా రాహుల్జీ, ప్రధాన కార్యదర్శి యారాసు అరుణ్ బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ బండ్ల బాబు, బుసం శ్రీనివాసరావు, పృధ్వి ఆదిశేషు, చింతా రాము, గౌరవాధ్యక్షులు డాక్టర్ బట్ట బద్రీనాథ్, దేవల మన బ్రహ్మ దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఒలుకుల మోహనరావు, బట్ట శివ, గుత్తి ప్రసాద్, పింజల లలిత ప్రసాద్, కర్ణ వర ప్రసాద్, పింజల శ్రీనివాసరావు, పన్నెం మోహనరావు, నాసిక వీరభద్రయ్య, దేవన వెంకట శివకుమార్, దేవన గంగాధర్, గుత్తి సదాశివరావు పాల్గొన్నారు.

పర్చూరు : మండల కేంద్రమైన స్థానిక బిఎఆర్, టిఎ జూనియర్ కళాశాల ఆవరణలో పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి, పర్చూరు చిన్మయ మిషన్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఉదయం 9నుండి 1 గంట వరకు వైద్య శిబిరం నిర్వహించారు. 360 మందికి డాక్టర్ ఆకాంక్ష, డాక్టర్ మంజుత్ రోగులకు కంటి పరీక్షలు నిర్వహించగా 200 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించినట్లు నిర్వాహకులు చెప్పారు. వీరికి గుంటూరు శంకర కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. శిబిరానికి హాజరైన రోగులకు అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు. తాగునీరు, అల్పాహారం ఏర్పాటు చేశారు. కంటి పరీక్షలకు ముందు బీపీ, షుగరు పరీక్షలు చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు పాబోలు ఉదయభాస్కర్, రోటరీ సభ్యులు రమేష్ చంద్ర, కెఎస్‌ఆర్‌కె ప్రసాద్, గిరిధర్‌రెడ్డి, అజయ్, చిన్మయ మిషన్ సభ్యులు, శంకర కంటి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షలు నిర్వహిస్తున్న శంకర కంటి ఆసుపత్రి వైద్యులు

భోజనం వడ్డిస్తున్న అన్నం సతీష్ ప్రభాకర్

అన్నదానం

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలో భీమవారిపాలెం శ్రీరామనవమి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన అన్న సంతర్పణను మాజీ శాసన మండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ ప్రారంభించారు. కార్యక్రమంలో లేళ్ళ నరేంద్ర నాధ్, అంబటి మురళీ, రౌతు శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి- చీరాల

పట్టణంలోని జయంతిపేట గేట్ సెంటర్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరుతో సల్లూరి అనిల్ ఆదివారం చలివేంద్ర ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా గత 8ఏళ్లుగా వేసవిలో ప్రజల దాహార్థి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కోండ్రు కిరణ్, కోటి దాస్, శీలం శ్యాం, కంచర్ల చిట్టి బాబు, గడ్డం సుబ్బారావు, గ్యార సాల్మన్, బత్తుల వీరయ్య, రవి, దయారత్నం, కోటి, పెద్దస్వామి, రాంబాబు, రత్నం, నీలంపురం శ్యామ్ పాల్గొన్నారు.

గుర్రం మురళీమోహన్‌ను సత్కరిస్తున్న సిఐ

మురళీమోహన్‌కు సేవారత్న అవార్డు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహన్‌కు కృతి ఫౌండేషన్ 5వ వార్షికోత్సవం సందర్భంగా అబ్దుల్ కలాం జాతీయ సేవా రత్న అవార్డు చీరాలలోని రోటరీ క్లబ్ ఆవరణలో చీరాల సిఐ సాంబ శివరావు, నాగమణి, టిడిపి అధికార ప్రతినిధి ఎం అమర్నాథ్, వెంకట అశ్విని చేతులు మీదగా అందజేశారు. ఎపి సిబిఎస్ ఈఎ జిల్లా అధ్యక్షులు, ఎపిఎస్‌ఎస్‌టిఎఫ్ రాష్ట్ర సంయుక్త అధ్యక్షుడు గుర్రం మురళీ మోహన్‌కు అవార్డు అందజేయటం గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. అలాగే సమాజ సేవ చేయడంలో, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాడంలో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. ఈ సందర్భంగా సోషల్ ఫోరమ్ సభ్యులు నాగిరెడ్డి, శేఖర్, శ్రీనివాసరెడ్డి, వై శ్రీను, లక్ష్మణరావు, నాగరాజు అభినందనలు తెలిపారు. ఇలాంటి అవార్డులు ఇవ్వడం ద్వారా సేవా కార్యక్రమాలను ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో కృతి ఫౌండేషన్ సభ్యులు, ప్రతినిధులు ఉన్నారు.

పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

- కరువు మండలాల్లో సహాయక చర్యలు చేపట్టాలి
- తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి
- సిపిఎం జిల్లా ప్లీనరీ డిమాండ్

ప్లీనరీలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు (ఫైల్)

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రకాశం జిల్లా రైతులను ఆదుకోవాలని, కరువు మండలాలుగా ప్రకటించిన 21 మండలాల్లో సహాయక చర్యలు చేపట్టాలని సిపిఎం డిమాండ్ చేసింది. సిపిఎంజిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా విస్తృత్త స్థాయి సమావేశ తీర్మానాలను ఆపార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు ఆదివారం పత్రికలకు విడుదల చేశారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హాజరైన సమావేశంలో నల్లబర్లీ, బర్లీ పొగాకు, మిర్చి, వరిపంటలకు మద్దతు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారని, మద్దతుధర ప్రకటించి నేరుగా ప్రభుత్వ సంస్థల ద్వారా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సమావేశం డిమాండ్ చేసిందన్నారు. వేసవి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని, తాగునీటి కొరత ఉన్న గ్రామాలు, పట్టణాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. ఒంగోలు, కనిగిరి, దర్శి, గిద్దలూరు, చీమకుర్తి, పొదిలి పట్టణాల్లో మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదించిన స్కీంలు చేసేందుకు అవసరమైన నిధులు కేటాయించాలన్నారు. ఉపాధి కూలీల వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వెలిగొండ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం హడావుడి తప్ప ఆచరణలో నిధుల కేటాయింపులు, పనులు సాగుతున్న తీరును పరిశీలిస్తే తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తుందన్నారు. నీరు వదలటానికి వీలుగా హెడ్ రెగ్యులేటర్, మొదటి సొరంగం లైనింగ్, మొదటి - రెండు సొరంగాల మధ్యగల రంధ్రాల మూసివేత, ఫీడర్ కెనాల్ రిపేర్లు, అప్రోచ్ కెనాల్ లెవలింగ్, మొదటి సొరంగం హెడ్ రెగ్యులేటర్ వద్ద ఉన్న మట్టి తొలగింపు, నిర్వాసితులకు పునరావాస ప్యాకేజి చెల్లింపు వగైరా అంశాలను ఎప్పటిలోపు పూర్తి చేస్తారో, ఎంత ఖర్చు అవుతుందో, ప్రభుత్వం ఎంత కేటాయించిందో, ఇంకా ఎంత అవసరమో వెల్లడిం చాలన్నారు. ప్రభుత్వ హామీ మేరకు 2026 వరద సీజన్ నాటికీ వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో మైక్రోఫైనాన్స్ కంపెనీల వేధింపులను అరికట్టాలన్నారు. పేదలు స్వయం ఉపాధి పొందేందుకు రుణాలను వ్యక్తిగత పూచీకత్తుపై మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు రిలయన్స్ కంపెనీకి పిసిపల్లి మండలంలో కేటాయించిన భూముల కౌలు చెల్లింపు, కురిచేడు తో పాటు 5 మండలాల్లో నెలకొల్పే పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు, భూముల కేటాయింపు, కౌలు తదితర అంశాలలో ప్రజలకున్న, అనుమానాలను నివతిచేస్తూ ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన వివరాలను బహిరంగ పర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి. కొండారెడ్డి, సయ్యద్ హనీఫ్, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాస రావు, ఎం.రమేష్, డి.సోమయ్య పాల్గొన్నారు.

15న పురస్కార గ్రహీతలకు సత్కారం

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉగాది పురస్కారాలు అందుకున్న నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ, కళామిత్ర మండలి సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నూనె అంకమ్మరావుకు ఈనెల 15న అభినందన సభ నిర్వహిస్తున్నట్లు నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షుడు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, శ్రీకష్ణదేవరాయ సాహిత్య సాంస్కతిక సేవా సమితి అధ్యక్షుడు కుర్రా ప్రసాద్ బాబు ఆదివారం ప్రకటనలో తెలిపారు. స్థానిక యన్‌టిఆర్ కళాక్షేత్రంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు చేతుల మీదుగా పుస్కార గ్రహీతలను సన్మానిం చనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, జిల్లా విద్యాశాఖాధికారి అత్తోట కిరణ్ కుమార్, ఒంగోలు ఆర్‌డిఒ కె.లక్ష్మీ ప్రసన్న, ఎన్‌టిఆర్ కళా పరిషత్ అధ్యక్షులు ఈదర హరిబాబు, సాహితీ పోషకులువీరవల్లి సుబ్బారావు, నారాయణ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు కొల్లా నారాయణరావు, జ్యోతిర్మయి హాజరు కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

టిడిపి బలోపేతానికి సమిష్టి కృషి

ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు

ప్రజాశక్తి ఒంగోలు కలెక్టరేట్

గ్రామ స్థాయి నుంచి టిడిపిని బలోపేతం చేసేందుకు కమిటీల నిర్మాణం అత్యవసరమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో 9,11,12 డివిజన్ల పరిధిలోని కార్యకర్తలతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం, కుటుంబ సాధికార సారధుల నియామకం గురించి వివరించారు. కుటుంబ సాధికార సారధుల నియామకం త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. పార్టీకి కార్యకర్తలే అసలైన బలమని, స్థానికంగా టిడిపి మరింత బలో ్ఎతం కావాలంటే, ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ప్రతి డివిజన్ , ప్రతి బూత్ స్థాయిలోనూ టిడిపి శ్రేణులు సమర్ధవంతంగా పని చేయాలని కోరారు. ప్రభుత్వ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత అందరిపై ఉంద ్న్నారు. ప్రతి కార్యకర్త ప్రజల సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారానికి కషి చేయాలన్నారు..డివిజన్లలో ఏవైనా సమస్యలు ఉంటే తన దష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే తెలిపారు. ఆ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

యూనియన్ బ్యాంకు

క్యాజువల్ ఉద్యోగుల సమ్మె బాట

నేడు విజయవాడలో ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

యూనియన్ బ్యాంక్ తాత్కాలిక, క్యాజువల్ ఉద్యోగులు సమ్మె బాట పట్టనున్నారు. అన్నికేడర్ల ఉద్యోగ నియామకం, వారంలో అయిదు రోజులపని అమలు, కాంట్రాక్టు, కాజువల్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ లాంటి డిమాండ్లతో దేశావ్యాప్తంగా యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్ (9బ్యాంకు యూనియన్స్) గత నెలలో ఆందోళన చేపట్టిన విషయం విదితమే. గత మార్చి 24,25 తేదీల్లో దేశ వ్యాప్తంగా తలపెట్టిన సమ్మెను గత నెల 21న ఢిల్లీలో ఆర్థిక మంత్రిత్వశాఖ, యుఎఫ్ఒబియు నాయకుల చర్చల నేపథ్యంలో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశారు. ఆచరణలో తాత్కాలిక, కాజువల్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ అంశం కొలిక్కి రాలేదు. దీంతో ఆల్ ఇండియా యూనియన్ బ్యాంకు ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు యూనియన్ బ్యాంక్‌లో పనిచేస్తున్న టెంపరరీ మరియు క్యాజువల్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఈనెల 14 ఏప్రిల్ అన్ని రాష్ట్ర కేంద్రాలలో ధర్నా చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా నేడు విజయవాడలో ధర్నా చేపట్టనున్నారు.

ప్రకాశం జిల్లాలో 54 యూనియన్ బ్యాంకు బ్రాంచిలు ఉన్నాయి. ఈ బ్యాంకుల్లో సుమారు 100కు పైనే తాత్కాలిక, కాజువల్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. గత పదేళ్లుగా పనిచేస్తున్న వీరిలో ఎక్కువ మంది ఉద్యోగ వయోపరిమితి దాటిన వారే. 2015 తర్వాత యూనియన్ బ్యాంకుల్లో హౌస్ కీపర్ రిక్రూట్మెంట్ జరగలేదు. 1 ఏప్రిల్ 2020 లో యూనియన్ బ్యాంక్ లో కార్పొరేషన్ బ్యాంక్ మరియు ఆంధ్రా బ్యాంక్ విలీనమైన తర్వాత దేశ వ్యాప్తంగా 2021 డిసెంబర్ నాటికి 9184 శాఖలకు గాను కేవలం 4895 హౌస్ కీపర్స్ మాత్రమే బ్యాంకుల్లో పని చేస్తున్నారు. ఈ బ్యాంకుల్లో4,289 హౌస్ కీపర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పర్మినెంట్ ఉద్యోగుల స్థానంలో తాత్కాలిక ఉద్యోగులు పనిచేస్తున్నారు.

విశ్రాంత ఉద్యోగుల స్థానంలో నియామకాలు చేపట్టడం లేదు

చిడితోటి శోభన్ బాబు,
బెఫీ, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు

గత పదేళ్లుగా బ్యాంకు లు సబ్ స్టాఫ్ క్యాడర్ ఉద్యోగుల రిక్రూట్మెంట్ చేపట్టలేదు. పదేళ్లలో ఎంతోమంది ఉద్యోగులు రిటైర్ అయ్యారు,(పమోట్ అయ్యారు. ఏళ్ళతరబడి ఆ ఖాళీలలో చాలీచాలని దినసరి వేతనాలపై ఉద్యోగులకు వర్తించే ఎటువంటి సౌకర్యాలు లేకుండా టెంపరరీ ఉద్యోగులతో బ్యాంక్ మేనేజ్మెంట్ పనిచేస్తుంది.

నేడు 'మీకోసం' రద్దు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళిఓ ప్రకటనలో తెలియ జేశారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవు దింగా ప్రకటించినందున ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సుదూర ప్రాంతాల నుంచి అర్జీలు ఇవ్వడానికి రావద్దని ఆయన పేర్కొన్నారు. జిల్లా ఎస్‌పి కార్యాలయంలోనూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేసినట్లుఎస్‌పి తుషార్ డూడి తెలిపారు.

ఒంగోలు కలెక్టరేట్ : డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం నిర్వహించాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (మీ కోసం) కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు ఎస్‌పి ఎఆర్.దామోదర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఫిర్యాదులు చేసేందుకు వ్యయ ప్రయాసలకు ఓర్చి జిల్లా పోలీసు కార్యాలయానికి సోమవారం ప్రజలు ఎవరూ రావద్దని ఆయన పేర్కొన్నారు. ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.





రెచ్చిపోతున్న మట్టి మాఫియా

- నాగెళ్లముడుపులో జోరుగా తవ్వకాలు
- ప్రభుత్వ భూములు యథేచ్ఛగా క్వారీలు
- రాత్రి వేళల్లో తరలింపు.. ట్రాక్టర్ మట్టి రూ.600 విక్రయం
- అక్రమార్కులకు గ్రామ అధికార పార్టీ నేతల అండ
- ఫిర్యాదు చేసినా కన్నెత్తి చూడని అధికారులు

తర్లుపాడు మండలంలో మట్టి మాఫియా బరితెగిస్తోంది. ప్రభుత్వ భూములను గుల్ల చేసి, కొల్లగొడుతోంది. అక్రమార్కులు ఎక్స్‌కవేటర్లతో మట్టిని తోడేస్తున్నారు. పొద్దు వాలితే చాలు ట్రాక్టర్లతో గ్రామాలకు, పొలాలలో లోతట్టు ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇక సెలవు రోజుల్లో అయితే పట్టపగలు కూడా ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నా, ఫిర్యాదు చేసినా కూడా పట్టించుకునేవారు కరువయ్యారు. మైనింగ్ శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోగా, రెవెన్యూ అధికారులు తమకు సంబంధం లేదన్నట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో అక్రమార్కులు యథేచ్ఛగా మట్టిని తవ్వి, అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు.

ప్రజాశక్తి-తర్లుపాడు

తర్లుపాడు మండలంలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. ముఖ్యంగా నాగెళ్లముడుపు గ్రామంలో మితిమీరి యథేచ్ఛగా అక్రమ తవ్వకాలు జరుపుతున్నారు. కొందరు గ్రామస్థాయి అధికార పార్టీ నేతల అండదండలతో గ్రామానికి చెందిన ఓ వైసిపి నేత అక్రమార్జనే ధ్యేయంగా, ప్రభుత్వ భూములను తవ్వుకొని, మట్టి దందా కొనసాగిస్తూ లక్షలు దండుకుంటున్నారు. ఇతర, చుట్టు పక్కల గ్రామాలకు, రోడ్లకు, పొలాలు, స్థలాల లోతట్టు ప్రాంతాలకు మట్టిని అక్రమంగా తరలిస్తూ పగటి వేళల్లో మట్టి తరలింపునకు ఆటంకాలు ఏర్పడతాయని ఉద్దేశంతో, రాత్రి వేళల్లో ఈ చీకటి వ్యవహారాన్ని సాగిస్తున్నారు. ప్రధాన రహదారి వెంటే ఇదంతా జరుగుతున్నా అధికారులు ఆ వైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై మట్టి దందా నిర్వాహకులు దౌర్జన్యం చేస్తూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.

ట్రాక్టర్లతో గ్రామాలకు మట్టిని తరలిస్తున్న దృశ్యం

కొండ పోరంబోకు భూముల్లో అక్రమ తవ్వకాలు

తర్లుపాడు మండలం, నాగెళ్లముడుపులో ఓ వైసిపి నేతకు జెసిబి, ట్రాక్టర్లు ఉన్నాయి. గత ప్రభుత్వంలో నాయకులు, అధికారుల అండదండలతో ఐదు సంవత్సరాలు ఇష్టారీతిన మట్టిని తవ్వుకొని లక్షల రూపాయలు దండుకున్నాడు. గతంలో అలవాటు పడిన వారంతా మట్టి అవసరమైతే చాలు అతని వద్దకే రావడంతో, తినమరిగిన ఆ మట్టి దందా నిర్వాహకుడు, ఇప్పుడు కూడా కొందరు గ్రామ టిడిపి నాయకులను మచ్చిక చేసుకొని ప్రభుత్వ భూములను కొల్లగొడుతూ డబ్బులు దోచుకుంటున్నాడు. నాగెళ్లముడుపు రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 80లో 180 ఎకరాల భూమి రికార్డులలో కొండ పోరంబోకుగా నమోదయింది. ఈ భూములలో ఎక్స్‌కవేటర్ సహాయంతో ట్రాక్టర్ల ద్వారా వేల ట్రిప్పులను, క్వారీలు పెట్టి రాత్రికి రాత్రే తరలిస్తున్నారు.

ట్రాక్టర్ మట్టి రూ.600

కొందరు గ్రామస్థాయి అధికార పార్టీ నేతల అండదండలు ఉన్న ఒక వైసీపీ నాయకుడు ట్రాక్టర్ మట్టిని రూ.600 చొప్పున విక్రయిస్తూ లక్షలు దండుకుంటున్నాడు. పగటివేళ వారికి వచ్చిన ఆర్డర్ల మేరకు, ఎంత మేర మట్టి అవసరం అవుతుందో తవ్వి సిద్ధం చేసుకుంటారు. రాత్రి 10 గంటల తర్వాత తరలింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. తెల్లవారుజాము ఐదు గంటలకు నిలిపివేస్తారు. ఈ మట్టి తవ్వకం తరలింపు అంతా ఆ గ్రామ వైసిపి నాయకుడే చూసుకుంటారు. వేరే ఎవరైనా సొంతంగా యంత్రాలు ఏర్పాటు చేసుకుంటే అధికారులు దాడులు చేస్తారు. ఆపై వాటిని సీజ్ చేస్తారు. ఇదీ ప్రస్తుతం తర్లుపాడు మండలంలోని నాగెళ్లముడుపు గ్రామంలో సాగుతున్న మట్టి మాఫియా దందా.

ఎక్స్‌కవేటర్ సహాయంతో మట్టిని ట్రాక్టర్లకు నింపుతున్న దృశ్యం

కన్నెత్తి చూడని అధికారులు

నాగెళ్లముడుపు గ్రామంలో మట్టిని అక్రమంగా తరలిస్తుంటే రెవెన్యూ, మైనింగ్ అధికారులు ఎవరూ ఆ వైపు కన్నెత్తి చూడటం లేదు. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన రెవెన్యూ అధికారులు, అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకోవాల్సిన మైనింగ్, రెవెన్యూ అధికారులకు సైతం అక్రమార్కులు అడిగినంత ముట్ట చెబుతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. అందుకే ఆ అధికారులు ప్రజలు ఫిర్యాదు చేస్తున్నప్పటికీ అటువైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నాగెళ్లముడుపు గ్రామంలో యథేచ్ఛగా జరుగుతున్న మట్టి మాఫియా దందా ఆగడాలను అరికట్టాలని, కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చెక్కు అందజేస్తున్న మంత్రి స్వామి

సిఎం సహాయనిధి చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని తూర్పునాయుడుపాలెం మంత్రి క్యాంపు కార్యాలయంలో సహాయనిధి చెక్కును రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పంపిణీ చేశారు. టంగుటూరు మండలంలోని నిడమలూరు గ్రామానికి చెందిన కనపర్తి సుబ్బారావు కుమారుడు కనపర్తి రోహిత్ 5 నెలల క్రితం అనారోగ్యం కారణాలతో మృతి చెందారు. కనపర్తి రోహిత్‌కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.74,537 చెక్కు మంజూరు అయింది. ఈ చెక్కును మంత్రి స్వామి ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.నిడమలూరు గ్రామ టీడీపీ అధ్యక్షులు కాకుమాని శ్రీకాంత్, మండల ఐటీడీపి అధ్యక్షులు కాకుమాని శ్రీనివాస్, గ్రామ టీడీపీ ప్రధాన కార్యదర్శి పేరాబత్తిన రంగారావు పాల్గొన్నారు.

17న మండల సమావేశం

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 17వ తేదీ గురువారం ఉదయం గం.11 లకు మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని ఎంపీడీవో ఆర్.దేవసేనకుమారి తెలిపారు. సర్వసభ్య సమావేశం ఎంపిపి పటాపంజుల కోటేశ్వరమ్మ అధ్యక్షతన జరుగుతుందని తెలిపారు. మండలంలోని ఎంపిటీసీలు, సర్పంచులు మండల కో-ఆప్షన్ సభ్యులు సమావేశానికి హాజరు కావాలన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-టంగుటూరు

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని టంగుటూరు శాఖ గ్రంథపాలకుడు గుమ్మడి వర్ధనరాజు అన్నారు. గ్రంథాలయంలో ఆదివారం చదవటం నాకిష్టం కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు అందరూ చక్కగా పాల్గొని ఇష్టపడి చదువుకున్నారు. విద్యార్థులు అందరూ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకొని ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని గ్రంథపాలకుడు తెలిపారు. టంగుటూరు చుట్టు పక్కల వారు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

డాక్టర్ రామలింగేశ్వరకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-మద్దిపాడు

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కాకుమాను అయ్యన్న మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మండల కేంద్రమైన మద్దిపాడు లోని నటరాజ కళా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని అయ్యన్న కుమారులు శశికిరణ్, అచ్యుత్ కుమార్, శ్రీ వర్మ ప్రారంభించారు. ఎయిమ్స్ హాస్పటల్ వైద్యులు న్యూరాలజిస్ట్ వి.నీరజ, ఊపిరితిత్తు వైద్య నిపుణులు రామలింగేశ్వరరావు, జనరల్ సర్జన్ బివి రమణారెడ్డి, ఆర్థోపెడిక్ కార్తీక్, జనరల్ సర్జన్ హర్ష కుమార్, ఐసీయూ స్పెషలిస్ట్ రోహిత్ కుమార్ రెడ్డి హాజరయ్యి రోగులను పరీక్షించారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరానికి 418 మంది హాజరయ్యి వైద్య సేవలను పొందారు. ఈ కార్యక్రమంలో కాకుమాను శ్రీనివాసరావు, సంజీవరావు ఏలూరు లక్ష్మీనారాయణ, కృపానందం,సుధాకర్, పవన్ పాల్గొన్నారు.

గోడ కూలి మహిళ మృతి

ప్రజాశక్తి- కనిగిరి

గోడ కూలి మహిళ మృతి చెందిన సంఘటన ఆదివారం సాయంత్రం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కనకపట్నం ప్రాంతంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే కనిగిరి మున్సిపాలిటీ శంకవరంకు చెందిన డబ్బుకొట్టు వెంకట లక్ష్మమ్మ (52) గడ్డి కోసుకునేందుకు కనకపట్నంలోని శివాలయం ప్రాంతానికి వెళ్లడం జరిగింది. వర్షం వచ్చేటట్లు ఉండటంతో ఆ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇంటి గోడ వద్దకు వెళ్లి నిలబడింది. అయితే వర్షం పెద్దది కావటంతో గోడ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. దీంతో గోడ వద్ద ఉన్న మహిళ వెంకట లక్ష్మమ్మ తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికుల సమాచారం మేరకు ఎస్సై తుళ్లూరి శ్రీరామ్ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలని విచారిస్తున్నారు.

వివరాలు సేకరిస్తున్న పోలీసులు

పూజల్లో పాల్గొన్న వైసీపీ నాయకులు

వైసీపీ నాయకుల పూజలు

ప్రజాశక్తి-తాళ్ళూరు

మండలంలోని విఠలాపురం గ్రామంలో శ్రీ వైకుంఠ రామాలయ పంచాహ్నిక ప్రతిష్ట మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆ గ్రామంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఒంగోలు పార్లమెంటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్యామల పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు కసిరెడ్డి రమణారెడ్డి, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూము సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్‌రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి ఐవి.సుబ్బారెడ్డి, నాయకులు కోట వెంకటరామిరెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, కృష్ణారెడ్డి, ఆ గ్రామస్తులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు భక్తులు ఈ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్నారు.

రైల్వే వినియోగదారుల కమిటీ మెంబర్‌గా శిద్దా సూర్య కుమారి

ప్రజాశక్తి-చీమకుర్తి

శిద్దా సూర్య కుమారి

రైల్వే వినియోగదారుల కమిటీ మెంబర్‌గా శిద్దా సూర్య కుమారి నియమితులయ్యారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ నుంచి నియామక ఉత్తర్వులు అందినట్లు శిద్దా సూర్య కుమారి తెలిపారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, కృష్ణ సాయి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత శిద్దా వెంకటేశ్వరరావు సతీమణి అయిన శిద్దా సూర్య కుమారి నియమితులు కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైల్వే వినియోదారుల కమిటీలు పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, రాష్ట్రాల నుంచి పలువురు సభ్యులు ఉంటారు. బుకింగు, క్యాటరింగ్, వెయిటింగ్ రూమ్ వంటి ప్రయాణికుల సంబంధిత యూనిట్‌లను, చెల్లుబాటయే టికెట్లు లేకుండా ప్రయాణిస్తున్నారని అనుమానం ఉంటే ఈ కమిటీ సభ్యులు కంపార్ట్మెంట్లను తనిఖీ చేసే అవకాశం ఉంటుంది. ఈ సందర్భంగా శిద్దా సూర్య కుమారి మాట్లాడుతూ రైల్వే వినియోగదారులకు, స్వచ్ఛమైన, నాణ్యమైన సేవలందించడానికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. కమిటీలు మూడేళ్లపాటు కొనసాగుతానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైల్వే శాఖకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

నూతన బోరు ఏర్పాటు

ప్రజాశక్తి-తర్లుపాడు

మండలంలోని కలుజువ్వలలపాడు పంచాయతీ, మేకలవారిపల్లి గ్రామంలో సంవత్సరాల తరబడి ప్రజలు తీవ్ర నీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ నూతన బోరు నిర్మాణం చేపట్టారు. ఆ బోరు బావి నుంచి పైప్‌లైన్ ఏర్పాటు చేసి కిలోమీటర్ దూరంలో ఉన్న హెడ్ ఓవర్ ట్యాంకుకి అనుసంధానం చేశారు. దీంతో మేకలవారిపల్లి గ్రామానికి నీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రజల హర్షం వ్యక్తం చేశారు. త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన కార్యదర్శి బాలకృష్ణకు, సర్పంచ్ ముండ్లపాటి సశిభోమనికి మరియు గ్రామ పెద్దలు మేకల అచ్చిరెడ్డికి ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ముంచుకొస్తున్న తాగునీటి ఎద్దడి

- పైపుల లీకులతో కలుషితమవుతున్న నీరు
- పైపుల నిర్వహణపై ప్రాథమిక అవగాహన లేని సిబ్బంది
- తాగునీటి సమస్య తీర్చాలని ప్రజల అభ్యర్థన

గడియార స్థంబం వద్ద వృధాగా పోతున్న నీరు

ప్రజాశక్తి - బాపట్ల

త్రాగునీటి సమస్య పట్టణ ప్రజలను తరుముకోస్తోంది. పట్టణానికి త్రాగునీరు అందించే చెరువులో నీరు అడుగంటడంతో గత వారం రోజులుగా రంగు మారిన నీటితో పట్టణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండలు ముదరడంతో నీటి సమస్య తీవ్ర రూపం దాల్చనుంది. నీటి సరఫరాపై పురపాలక సంఘం తీసుకుంటున్న చర్యలపై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్రాగునీటి నాణ్యతా ప్రమాణాలు సాంకేతిక నిపుణులు పరిశీలిస్తూనే ఉన్నారు. అయినప్పటికీ కాచి వడపోసిన నీరు మాత్రమే తాగాలని అధికారుల సూచిస్తున్నారు.

పెరుగుతున్న నీటి అవసరాలు

పట్టణ జనాభా విస్తరించే కొద్దీ తాగునీటి అవసరం పెరుగుతుంది. ఒక చెరువు మీదే లక్ష మంది జనాభాకు నీరు అందిస్తున్నారు. మరో చెరువు ఆవశ్యకత పుష్కర కాలంగా హామీలకే పరిమితమైంది. ప్రతి ఏటా వేసవిలో పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తుతూనే ఉంది. తాజాగా మంచి నీటి చెరువులో 17 అడుగులు మాత్రమే నీరు ఉంది. ఈ వేసవిలో చెరువులో నీరు ఉన్న నీరు ఏ మాత్రం సరిపోదు. సాగునీటి కాలువలకు సకాలంలో నీరు వదిలితే ఇబ్బంది ఉండదు. అక్కడ ఆలస్యం అయ్యే కొద్దీ ఇక్కడ చెరువులో నీరు అడుగంటి పోతుంది. 12 అడుగుల పైబడి మాత్రమే చెరువులో నీరు వినియోగించాల్సి ఉంటుంది. ఇప్పుడున్న పరిస్థితులను బట్టి చూస్తే ఐదు లేదా ఆరు అడుగులకు మించి మంచినీరు వినియోగించే అవకాశం లేదు. ఈ పరిస్థితుల్లో తాగునీటికి ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని చెప్తున్నారు. సకాలంలో తాగునీరు రాక ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసిన సందర్భాలు ఉన్నాయి. రోజు మార్చి రోజు తాగు నీరు అందించిన పరిస్థితి గతంలో చూశాం. ఇలా ప్రతి ఏటా వేసవిలో తాగునీటి సరఫరాకు ఏదో ఒక ఇబ్బంది తలెత్తుతూనే ఉంది. దీనికి తోడు పట్టణంలో పైపులైన్లు మరమ్మతులకు గురవడంతో సమస్య మరింత జటిలమైంది.

ఇంజనీరింగ్ విభాగం వైఫల్యంతో త్రాగునీరు కలుషితం

గత ప్రభుత్వంలో జిబిసి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా అంతర్గత నీటి పైపులైన్లు మార్పులు, చేర్పులు చేసే అంశంపై ఇంజనీరింగ్ విభాగం అధికారులు సక్రమంగా పైపులు అమర్చకపోవడంతో జిబిసి రోడ్డు కొత్త బస్టాండ్ మొదలు డిఎంపల్లి వరకు రోడ్డు పొడవునా పైపులు లీకుల మయమైంది. ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేస్తున్నప్పటికీ పరిస్థితి యథాతదంగానే కొనసాగుతోంది. శాశ్వత మర మత్తులకు నోచుకోక రోడ్డంతా ఎక్కడబడితే అక్కడ గుంటలు తీస్తూనే పనులు చేస్తున్నారు. సాంకేతికపరమైన సమస్యలతో త్రాగునీరు కలుషితానికి దారితీస్తోంది. పురపాలక సంఘంలో ప్రాథమిక అవగాహన లేని సాంకేతిక సిబ్బందితో పనులు చేయించడం వల్ల తరచూ పైపులు మరమ్మత్తులు చేయాల్సి వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. గడియార స్తంభం, కన్యకా పరమేశ్వరి ఆలయం ఎదురు ఎన్నిసార్లు మరమ్మత్తులు చేసినా తిరిగి పైపులు లీకవుతున్నాయి. రహదారి విస్తరణ పనుల్లో పైపులైను సక్రమంగా వేయలేదనే విమర్శ ఉంది. దానికి తోడు నిష్ణాతులైన సాంకేతిక సిబ్బంది లేకపోవడం, తరచూ పైపుల లీకుల సమస్య ప్రజలను వెంటాడుతూనే ఉంది. అయినప్పటికీ ఎప్పటికప్పుడు మరమత్తులు నిర్వహిస్తూనే ఉన్నారే తప్ప శాశ్వత పరిష్కారానికి అధికారులు అన్వేషించడం లేదు. జిబిసి రోడ్డులో పైపులైన్ లీకులపై నిష్ణాతులైన సాంకేతిక నిపుణులతో మరమ్మతులు నిర్వహించి పరిస్థితి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

చర్యలు చేపట్టని పాలకులు

ప్రతి ఏటా త్రాగునీటి అవసరాలు పెరుగుతున్నప్పటికీ దానికి తగ్గట్టుగా పాలకులు చర్యలు తీసుకోకపోవడంపై ప్రజలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. లక్ష జనాభా దాటిన పట్టణంలో ఒక్క చెరువు ప్రజల అవసరాలు తీర్చే విధంగా లేకపోవటంతో నీటి సమస్య ఎదురౌతుంది. ఎండల ప్రభావం పెరిగే కొద్దీ తాగునీటికి మరింత ఇబ్బంది తలెత్తే అవకాశం ఉంది. పట్టణంలో ఇప్పుడున్న చెరువు ద్వారా పూర్తి స్థాయిలో నీటి సరఫరా జరిగితే 10 రోజుల వరకు మాత్రమే చెరువులో ఉన్న నీళ్లు సరిపోతాయి. రోజు మార్చి రోజు సరఫరా చేస్తే ఈ నెల గట్టెక్కవచ్చు. అప్పటిలోగా పై నుండి కాలువలకు నీళ్లు వదిలితే సరి. లేకపోతే పరిస్థితి ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. పట్టణంలో రంగు మారిన నీళ్ల ప్రజల్ని భయాందోళనకు గురి చేస్తున్నాయి. వేసవిలో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందనే ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోంది. తాజాగా రంగు మారిన నీళ్ల పరిస్థితిపై గుంటూరు మెడికల్ కళాశాలకు చెందిన సాంకేతిక నిపుణుల బృందం పరిశీలిస్తోంది. తాగునీటి నమూనాలు సేకరించి పరీక్షల అనంతరం ఫలితాలు వెల్లడిస్తారని చెబుతున్నారు.

పైపుల లీకులతో జిబిసి రోడ్డులో వృధాగా పోతున్న నీరు

గాలివానతో దెబ్బతిన్న ఉద్యాన పంటలు

ప్రజాశక్తి - బాపట్ల

కూలిన ఇనుప పరంజం

గాలివాన దుమారం జనజీవనాన్ని పరుగులు తీయించింది. అకస్మాత్తుగా వాతావరణంలో వచ్చిన మార్పు, పిడుగుల శబ్దాలు గుండె దడ పుట్టించేలా చేశాయి. ఎక్కడ పడితే అక్కడ చెట్ల కొమ్మలు విరిగి పడిపోయాయి. పట్టణంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు నామరూపాల్లేకుండా పోయాయి. పలుచోట్ల షాపులకు ఆసరాగా ఏర్పాటు చేసిన రేకులు చెల్లా చెదురుగా ఎగిరిపడ్డాయి. తీవ్ర గాలి దుమారం నేపథ్యంలో రవాణా వ్యవస్థకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ సరఫరా అంతరాయం కలిగింది. ఉదయం నుండి ఎండ తాపంతో తల్లడిల్లుతున్న ప్రజలకు చల్లటి వాతావరణం మంచి ఆహ్లాదాన్ని పంచుతూనే ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కంగారు పుట్టించింది. చాలా చోట్ల పిడుగులు పడినట్లు సమాచారం. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కోతకు వచ్చిన మామిడికాయలు నేల రాలాయి. కర్లపాలెం మండలంలో వేరుశనగ, మినుము, వరి పంటలను కాపాడుకోవడానికి రైతులు తల్లడిల్లిపోయారు. పూల తోటలు, ఆకు కూరలు, ఇతర కూరగాయల తోటలు సాగు చేసిన రైతులు గాలి వానతో తీవ్రంగా నష్టపోయారు. వేసవిలో కాపుకు వచ్చిన మల్లె, ఇతర పూలు గాలికి రాలిపోయాయి. జిల్లాలోని అనేక ప్రాంతాల్లో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. విద్యుత్ తీగలు తెగిపడిపోవడంతో అంతరాయం ఏర్పడింది. గ్రామాల్లో అంధకారం అలముకుంది. బాపట్ల తెలుగుదేశం కార్యాలయం వద్ద నిర్మాణంలో ఉన్న ఒక భవన ఇనుప పరంజా విరిగి రోడ్డుమీద పడిపోయింది. నిత్యం జన సంచారం ఉండే ప్రాంతమైనప్పటికీ ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. గంటన్నర పాటు ప్రజానీకాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేసింది.

పిడుగుపాటుకు కొబ్బరి చెట్టు దగ్ధం

ఆకస్మికంగా పట్టణంలో ఆదివారం ఈదురు గాలులు, గాలి దుమారం ధాటికి ప్రజలు అతలాకుతలం అయ్యారు. పట్టణంలో ఓ కొబ్బరి చెట్టుపై పిడుగు పడింది. పట్టణంలోని భీమావారిపాలెం కట్టెల ఆడితి యజమాని కట్టా నాగ రాజు ఇంటి ప్రాంగణంలోని కొబ్బరి చెట్టుపై పిడుగుపడి కొబ్బరి చెట్టు దగ్ధమైం ది. సమాచారం తెలిసి న వెంటనే అగ్నిమాపక సిబ్బంది స్పందించి మంటలను ఆర్పేశారు. గాలి, ఉరుముల ధాట ికి ప్రజలు ఆందోళన చెందినప్పటికీ ఏ విధమైన నష్టం జరగలేదని ఊపిరి పీల్చుకున్నారు.

ర్యాలీగా వెళుతున్న సండే స్కూల్ చిన్నారులు

క్రీస్తు సందేశం సమాజానికి అవసరం

ప్రజాశక్తి - బాపట్ల

క్రీస్తు బోధనలు నేటి సమాజానికి అనుసరణీయమని సిబిజడ్ చర్చ్ పాస్టర్ డిఎం రాహుల్ దేవ్ అన్నారు. మట్టల ఆదివారం సందర్భంగా సిబిజెడ్ చర్చి ఆధ్వర్యంలో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎం పవిత్ర కుమార్, కెజె విమోచన శుభకర్, జె క్రిస్టఫర్, జె సాదు హెర్బర్ట్, టి ప్రేమ్చంద్, డానియల్, సంఘస్తులు, సండే స్కూల్ చిన్నారులు పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలోని అన్ని గ్రామాల్లో మట్టల ఆదివారంను నిర్వహించారు. ఎపిఫనియా లూథరన్ చర్చి పాస్టర్ రెవరెండ్ రిచర్డ్స్ పచ్చ మాట్లాడారు. లూథరన్ దేవాలయం నందు చిన్న పిల్లలు, పెద్దలు మట్టలు ధరించి గ్రామంలోని వీధులన్నీ తిరుగుతూ క్రీస్తును రాజుగా ప్రకటించారు. అనంతవరం గ్రామంలో పాస్టర్ శాంతి కుమార్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలు మట్టలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అనంతవరం పాస్టరమ్మ సుధారాణి, యద్దనపూడి పాస్టరమ్మ మౌనిక పచ్చ, మణెమ్మ, వలేరు ప్రకాష్, మేరీ బాబు, పాల్గొన్నారు.

చీరాల : మట్టల ఆదివారం సందర్భంగా పట్టణంలోని పలు ప్రార్థన మందిరాల్లోని సండే స్కూల్ చిన్నారులతో ఈత మట్టలతో ర్యాలీ నిర్వహించారు. సెయింట్ మార్క్స్ లూథరన్ చర్చ్ చిన్నారులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రార్థనలు చేశారు. విఠల్ నగర్ మన్నా ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పాస్టర్ రాజేష్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

అవార్డులు అందజేస్తున్న పౌండేషన్ ప్రతినిధులు

కృతి ఫౌండేషన్ సేవరత్నా అవార్డులు

ప్రజాశక్తి - చీరాల

సమాజ సేవలో అందరూ భాగస్వాములు కావాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక రోటరీ కమ్యూనిటీ హాలులో కృతి ఫౌండేషన్ అధినేత అశ్విని ఆధ్వర్యంలో పౌండేషన్ స్థాపించి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న పలువురిని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ సేవారత్న అవార్డులతో ఆదివారం సత్కరించారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు మద్దలూరి అమర్నాథ్, జమ్మలమడక నాగ మణి, పశు సంవర్ధక శాఖ జెడి డాక్టర్ బాబీ రాణి, చిన్నగంజాం తహశీల్దారు జె ప్రభాకరరావు, వన్ టౌన్ సిఐ సూరేపల్లి సుబ్బారావు, మెరైన్ సిఐ సింగిరీసు సాంబశివరావు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అమృతపాణి, గౌరవ అధ్యక్షులు ఆకురాతి వెంకట వరప్రసాదరావు అవార్డు గ్రహీతలను సన్మానించారు. జర్నలిస్టుగా పనిచేస్తున్న ఎస్వి కృష్ణారెడ్డిని, వైద్య, సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ తాడివలస దేవరాజును డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం జాతీయ సేవ రత్నా అవార్డుతో సత్కరించారు. ఈ నేపథ్యంలో కృతి ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలు ప్రజలకు అందించాలని ఫౌండేషన్ చైర్మన్ అశ్వినిని కోరారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని వివిధ ప్రాంతాల్లో ఎక్సై జ్ అధికారులు ఆదివా రం దాడులు నిర్వహిం చారు. దాడుల్లో ఒకరి వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 8మద్యం బాటిల్స్ స్వాదీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా చీరాల ప్రొహిబి షన్ ఎక్సైజ్ ఎస్ఐ బి శ్రీహరి మాట్లాడుతూ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు వివిధ ప్రదేశాల్లో సో దాలు నిర్వహించినట్లు చెప్పారు. చల్లారెడ్డిపాలెం గ్రామం లోని పెట్రోల్ బంక్ వద్ద అక్రమంగా మద్యం కలిగి ఉన్న వేటపాలెం సర్వోదయ కాలనీకి చెందిన షేక్ సుభానిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అతని వద్ద ఉన్న ఎనిమిది విస్కీబాటిళ్ల స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎక్సైజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.

మహిళ దారుణ హత్య

ప్రజాశక్తి-కురిచేడు

ఒక మహిళ హత్యకు గురైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. కురిచేడు బోధనపాడు గ్రామ శివారు ప్రాంతంలో దర్శి ఎన్ఎస్పి కాలనీకి చెందిన అన్నిబోయిన లక్ష్మి (45) హత్యకు గురైందని ఎస్ఐ శివ తెలిపారు. ఆమె గత రెండు రోజుల నుండి ఇంటికాడ బయలుదేరి ఎక్కడికి వెళ్ళిందో తెలియదని స్థానికులు తెలిపారు. ఆమె దర్శి మండలం రాజంపల్లి గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ ఏడుకొండలతో వివాహేతర సంబంధం ఏర్పరచుకుని ఉందని తెలిపారు. పొలం పనులకు కెళ్ళిన వాళ్లు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో తమ సిబ్బందితో సంఘటన ప్రాంతానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించినట్లు తెలిపారు. తలపై బండరాయితో కొట్టినట్లు ప్రాథమికంగా తమ విచారణలో తేలిందని అన్నారు. ఆమెకున్న ముగ్గురు సంతానంలో ఇద్దరు మగపిల్లలు, ఒక అమ్మాయి ఉన్నారు. అమ్మాయికి వివాహం చేసినట్లు తెలిపారు. ఇద్దరు కుమారులు తల్లి వద్దే ఉంటున్నారని తెలిపారు. కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. విచారణలో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బోధించు! సమీకరించు!! పోరాడు!!!
ప్రపంచ మేధావి....
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి....
భారత రాజ్యాంగ నిర్మాత
డాక్టర్ బాబాసాహెబ్
అంబేద్కర్ జయంతి సందర్భంగా
స్మరించుకుంటూ...
వారి ఆశయాలు కొనసాగాలని
కోరుకుంటూ...
పోపూరి వెంకయ్య
వెల్ల చెరువు, సంతమాగులూరు (మం)
బాపట్ల జిల్లా

అంబేద్కర్ జయంతి
శుభాకాంక్షలు
ఆధునిక భారత పితామహుడు,
ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి
134వ జయంతి శుభాకాంక్షలు
పి.రవికుమార్
S.G.T. HM
Mpp (AA), అనంతవరం
SK.నీలోఫర్,
S.G.T. ఉపాధ్యాయురాలు.
Mpp (AA), అనంతవరం
కోటి రామమోహనరావు
School assistant,
ZPH School, అనంతవరం
రావినూతల యోహాను
School assistant Telugu
ZPH School, అనంతవరం
యద్దనపూడి మండలం, బాపట్ల జిల్లా

అంబేద్కర్ జయంతి
శుభాకాంక్షలు
భారత రాజ్యాంగ నిర్మాత,
పేద ,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి
ప్రపంచ మేధావి భారతరత్న
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
134 వ జయంతి సందర్భంగా
గ్రామ ప్రజలకు అభిమానులకు
శుభాకాంక్షలు
కాకర్ల మూడి చిన్నయ్య, సర్పంచ్
నూతలపాడు గ్రామపంచాయతి,
పర్చూరు మండలం, బాపట్ల జిల్లా

ప్రపంచ మేధావి ప్రపంచ పరిపాలన వ్యవస్థకే దిక్సూచి
భారత రాజ్యాంగ నిర్మాత
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
అందుకో మీకివే మా జోహార్లు...
ఆయన అడుగుజాడల్లో
నడుద్దామని
ఆకాంక్షిస్తూ..
భారత రాజ్యాంగ నిర్మాత
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్.
బి.ఎల్.రామనాయక్,
హెడ్మాస్టర్,
ప్రభుత్వ జిల్లాపరిషత్ హైస్కూల్,
రాచర్ల ,రాచర్ల (మం)
జై భీమ్ లతో...
అంబేద్కరిస్టులు
గిద్దలూరు (మం)

భారతీయులందరికీ
సమాన హక్కులు కల్పించే
భారత రాజ్యాంగము సృష్టించిన
భారత రాజ్యాంగ నిర్మాత,
ప్రపంచ మేధావి
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారికి
ఇవే
మా కృతజ్ఞతలు.
భారత రాజ్యాంగ నిర్మాత
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్.
ప్రభుత్వ వెనుకబడిన
తరగతుల హాస్టల్స్
సంజీవరావుపేట - ముండ్లపాడు, గిద్దలూరు (మం), ప్రకాశం జిల్లా.

అంబేద్కర్ జయంతి
శుభాకాంక్షలు
నవభారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి
134 వ జయంతి శుభాకాంక్షలు
మాలపాటి సృజన, M.Sc
ఎం.పి.టి.సి -2, త్రిపురాంతకం

అంబేద్కర్ జయంతి
శుభాకాంక్షలతో...
బడుగు బలహీన వర్గాల
ఆశాజ్యోతి, పేదల పెన్నిధి,
రాజ్యాంగం ఆయుధంగా అందరికీ
సమాన హక్కులు కల్పించిన
భారతరత్న డాక్టర్
బాబాసాహెబ్ అంబేద్కర్
జయంతి సందర్భంగా
ఆ మహనీయున్ని స్మరించుకుంటూ ...
భారతరత్న
డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్.
భారత రాజ్యాంగ నిర్మాత.
రాచర్ల మండల మహిళా సమైక్య
రాచర్ల.

అంబేద్కర్ జయంతి
శుభాకాంక్షలు
EDUCATE . AGITATE . ORGANIZE
భారతరత్న, ప్రపంచ మేధావి,
భారత రాజ్యాంగ నిర్మాత
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి
134వ జయంతి శుభాకాంక్షలు
ప్రజాశక్తి అభిమానులు
పూనూరు ,యద్దనపూడి
బాపట్ల జిల్లా

అంబేద్కర్ జయంతి
శుభాకాంక్షలతో..
ప్రపంచ మేధావి,
భారత రాజ్యాంగ నిర్మాత
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి
ఇవే మా జోహార్లు....
ఆయన ఆశయ సాధన కోసము
కృషి చేద్దామని ఆకాంక్షిస్తూ...
భారతరత్న
డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్.
భారత రాజ్యాంగ నిర్మాత.
డాక్టర్ అల్లూరు శివకోటేశ్వరరావు
M.A,M.Ed
ఎంఈఓ-1, రాచర్ల మండలం
వారణాసి గిరిధర శర్మ
M.Sc , M.Phil, M.Ed
ఎంఇఓ-2, రాచర్ల మండలము.